# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 299 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | డిసెంబర్ | 8-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.






## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

హైదరాబాద్, డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. -మిగతా 2 లో

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా.?



- గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?
- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ
- మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతడి
- కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నల్గొండ,డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ -మిగతా 2 లో

## మీ పోరాటానికి అండగా ఉంటాం



- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

హైదరాబాద్, డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి -మిగతా 2 లో



## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశిం -మిగతా 2 లో



## కూటమికి సారథ్యం వహిస్తా

- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

కోల్‌కత్తాడిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో -మిగతా 2 లో



## పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్

ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన
మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. -మిగతా 2 లో

## ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు



- టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్
- సన్నాహాలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి -మిగతా 2 లో



## మరో 15 ఏళ్లు మాదే అధికారం

- ఏడాది పాటు అద్భుతమైన పాలన
- రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం
- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి ఏడాది -మిగతా 2 లో

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

(మొదటి తరువాయి)

స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు. ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌ని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నరు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్‌ని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు.

# మరో 15 ఏళ్లు మాదే అధికారం

(మొదటి తరువాయి)

సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అధ్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు. ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

# పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్

(మొదటి తరువాయి)

మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

(మొదటి తరువాయి)

డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

(మొదటి తరువాయి)

చుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు

# ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

(మొదటి తరువాయి)

ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ొ%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.

# కూటమికి సారధ్యం వహిస్తా

(మొదటి తరువాయి)

చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద సమయంలో కొండంత అండ

## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




యాచారం,డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాములు అనారోగ్యానికి గురయ్యారు . ఆసుపత్రి ఖర్చుల చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అతనికి మేడిపల్లి మాజీ ఎంపీటీసీ యాచారం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం సహకారంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బాధిత సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 2,50,000/ విలువ గల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం కోసం ఎవరు వచ్చినా తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదోని పక్షాన ఉంటుందని గుర్తు చేశారు. ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు బన్నే జంగయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముంత గణేష్...కుటుంబ సభ్యులు .గడ్డం కుమార్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


# మధిరలో కొండచిలువ హాల్ చల్

## -ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుడు స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ



/ఖమ్మం జిల్లా (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

మధిర పట్టణం లో వైరా రోడ్డు జిలుగుమాడు గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై భారీ కొండచిలువ ప్రత్యక్షమవడంతో వాహనదారులు, ప్రజలు,భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఆర్కే ఫౌండేషన్ స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ కు తెలియజేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ఉన్న కొండచిలువను అతి చాకచక్యంగా బంధించి తిరిగి అడవిలోనికి వదిలివేశారు. మధిర ఖమ్మం ప్రధాన రహదారి కావటం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పాము ను చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురవ్వగా.. తక్షణం స్పందించి కొండచిలువను రక్షించిన స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణను పలువురు అభినందించారు.




# చల్లా శ్రీకాంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

## - తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



షాద్ నగర్,డిసెంబర్ 07(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

షాద్ నగర్ ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..


# రోడ్డు మరమత్తులు ప్రారంభం



కడ్తాల్,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)

మండల పరిధిలోని మక్తమాధారం - నేదునూరు రోడ్డు గుంతల మయంగా కావడంతో కడ్తాల్ మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు అర్కోటం బాల్ రాజ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మరమత్తులను చేయించారు. నేదునూరు నుంచి మక్తమధారం గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సులకు గుంతల రోడ్డు ఉండడంతో ఇబ్బందిగా మారింది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన కిసాన్ సెల్ బాల్ రాజ్ రోడ్డును జెసిబి సాయంతో మరమత్తులు చేయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, సత్యనారాయణ, డ్రైవర్ బండి శ్రీనివాస్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు స్వచ్ఛంద సేవకునికి ఆంధ్రప్రదేశ్ లో అవార్డు








మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సామాజిక రంగం లో ముప్పై అయిదు సంవత్సరములు అనుభవము ఉన్న డాక్టర్ బొడ్డపాటి దాసు సహకారంతో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ టీం వారు మాసేవలను గుర్తించి ఈనెల 10-12-2024 వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ లో జరుగు అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం ప్రతిభ పురస్కార్ అవార్డ్స్ కు డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త ఎంపిక చేసినందుకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ టీం వారికి రాజేంద్రప్రసాద్ గుప్త ధన్యవాదములు తెలిపారు. ఈ ప్రతిభ పురస్కార్ అవార్డ్స్ ను అందుకోవడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక,పాండిచ్చేరీ, ఒరిస్సా రాష్ట్రాల నుండి ప్రముఖులు పాల్గొంటున్నారు అని తెలిపారు డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ( పాలమూరు )కు చెందిన స్వచ్ఛంద సేవకుడు డా. నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త చెప్పారు. నేను ఇప్పటివరకు తీసుకున్న ప్రతి అవార్డును మా అమ్మ గారితో కలిసి తీసుకోవడం జరిగింది. ఈ అవార్డును కూడా మా అమ్మగారితో కలిసి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి

## -నూతన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన సింగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన రావుల



వనపర్తి,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :

భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం(బి.ఆర్.ఎస్.కె.వి)ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తాతరాములు, ప్రధాన కార్యదర్శిగా జంగిడి.వెంకటయ్య ఎన్నికైనందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి అని ప్రయాణికులను దేవుళ్ళుగా భావించాలి అని అన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని వారికిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కె.సి.ఆర్ హయాములో కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు అని అనేక చోట్ల కార్మిక భవనాలు నిర్మించామని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గాన్నికి అభినందనలు తెలిపిన రావుల నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఫోన్ ద్వారా రావుల చంద్రశేఖరరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, నందిమల్లఅశోక్ ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,జాత్రీ నాయక్, నీలస్వామి,గౌడనాయక్, చిట్యాల.రాము ,జె.శ్రీనివాసులు, యాదయ్య, రాములు, శ్రీను,మన్నెం తదితరులు పాల్గొన్నారు.

# ట్రైన్ ఆలస్యమైతే భోజనం ఫ్రీ - ఐఆర్సీటీసి నిర్ణయం



**న్యూ ఢిల్లీ,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తాము ప్రయాణించాల్సిన ట్రైన్ 2 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఆలస్యమైతే ప్రయాణికుల కు ఐఆర్సీటీసి ఉచిత భోజనం అందించనుంది.లి ప్రస్తుతం ఈ సర్వీస్ రాజధాని, శతాబ్ది, దురంతో ఎక్స్ప్రెస్ వంటి ప్రీమియం రైళ్లలో అందుబాటు లో ఉంది.వీటిలో టీ, కాఫీ, బిస్కెట్లు, బ్రెడ్, భోజనం ఆర్డర్ చేయొచ్చు.ట్రైన్ ఎక్కకముందే 3 గంటల కన్నా ఎక్కువ సమయం ఆలస్యమైతే టికెట్ క్యాన్సిల్ చేసుకోవచ్చు. వెయిటింగ్ రూమ్స్ లో అదనపు ఛార్జీలు కూడా ఉండవు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీలో 12, 13 వార్డుల మహిళలు మంచినీటి సమస్యపై నిరసన



**కొల్లాపూర్, డిసెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 12 మరియు 13 వార్డులలో గత 3 నెలలుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. సంబంధిత కమీషనర్ కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆ వార్డుల మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఈరోజు కట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో 12 మరియు 13 వార్డుల మహిళలు ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించారు. మహిళలు తమ సమస్యలను పరిష్కరించాలని, తాగునీటి సౌకర్యం సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు సంబంధించి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# డిసెంబర్ 8న షాద్ నగర్ బ్రాహ్మణ సంఘం ఎన్నికలు

**షాద్ నగర్,డిసెంబర్ 07(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

షాద్ నగర్ నియోజకవర్గం స్థాయి బ్రాహ్మణులకు తెలియజేయునది ఏమనగా తేదీ 8న ఆదివారం రోజున షాద్ నగర్ నియోజకవర్గం, మరియు అన్ని మండలాలకు, సంబంధించిన బ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. కావున, నియోజకవర్గంలోని అందరూ బ్రాహ్మణులు శాఖ బేధం లేకుండా, పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా మనవి, సమయం: మధ్యాహ్నం 2 గంటలకు, ఠాగూర్ హై స్కూల్ షాద్ నగర్, ఇట్లు అడక్ కమిటీ, అధ్యక్షులు సంబరాజు రవి శర్మ, ప్రధాన కార్యదర్శి కోచగంటి మహాదేవన్ బాను శర్మ, సహచర కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు..

# రంగారెడ్డిలో యస్సీ కులాల వర్గీకరణపై బహిరంగ విచారణ

**రంగారెడ్డి, డిసెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

యస్సీ కులాల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ డిసెంబర్ 10, 2024న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (మేడ్చల్, వికారాబాద్) పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించనుంది. ఈ కమీషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై విచారణాత్మక అధ్యయనం చేయనుంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి విడుదలైన ప్రకటన ప్రకారం, డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ 10.12.2024న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహిరంగ విచారణను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని (మేడ్చల్, వికారాబాద్) యస్సీ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ వినతులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.

# జగన్ గుప్త విగ్రహం వద్ద అన్నదానం







**నల్లగొండ జిల్లా డిసెంబర్ 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

చింతపల్లి మండలం మాల్ లో ప్రముఖ వ్యాపార వేత్త వూరే జగన్ గుప్త మృతి చెంది నేటికి 53 నెలలు పురష్కరించు జగన్ గుప్త విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులు మాల్ లోని జగన్ గుప్త అభిమానులు ఈ సందర్భంగా జగన్ గుప్త కుటుంబ సభ్యులు జగన్ గుప్త విగ్రహం వద్ద అన్నదానం చేశారు . ఈకార్యక్రమంలో సోదరుడు ఉరే లక్ష్మణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో అగ్నిప్రమాదంకి గురైన లక్ష్మీ కాటన్ మిల్లు పరిశీలించిన డీకే అరుణ



**నారాయణపేట, డిసెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నారాయణపేట జిల్లా ధన్వాడలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ శుక్రవారం స్పందించారు. ఆమె నేతృత్వంలో బీజేపీ నాయకులు లక్ష్మీ కాటన్ మిల్లును సందర్శించి, మిల్లు యజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు, నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీకే అరుణ మాట్లాడుతూ, "ఈ అగ్నిప్రమాదం వల్ల మిల్లులో భారీ ఆస్తినష్టం జరిగింది. బాధితులకు తగిన పరిహారం అందించేందుకు ప్రతి ప్రయత్నం చేస్తాం. నష్టపరిహారం విషయంలో ప్రభుత్వంతో చర్చలు జరిపి, సహాయం అందిస్తామని హామీ ఇస్తున్నాం," అని తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా మిల్లులో పనులు పూర్తిగా స్థంభించిపోయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె యజమానులకు సూచనలు చేశారు. డీకే అరుణ పర్యటన స్థానికంగా ప్రజలలో విశ్వాసాన్ని పెంచిందని, ఆమె చర్యలు బాధితులకు మానసిక ధైర్యాన్ని ఇచ్చాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి పాలకావడి మహోత్సవం





**వనపర్తి,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

వనపర్తి పట్టణంలో శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని అమరవాది నరేందర్ గురు స్వామిఆనంద్ గురు స్వామిమల అధ్యక్షతన శబరీష ఏ ఎన్ శిష్యబృందం ఆధ్వర్యంలో రామాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పాలకావడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పాలకావడి మహోత్సవం అనంతరం సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, అయ్యప్ప భక్తులు,పట్టణ వాసులు అధిక సంఖ్యలో మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపను పొందారని గురు స్వాములు తెలిపారు.


# పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేస్తున్న అధికారులు



**యాచారం డిసెంబర్ 07 ( నీలగిరి ఏక్స్‌ప్రెస్ )**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను అధికారులు ముమ్మరంగా చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో ఇప్పటి కి ప్రచురించిన ఓటరు జాబితా అంధారంగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేశారు. గతంలో తారహనే జిల్లాలో మూడు విడితల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


# కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబాకి సన్మానం



**కల్వకుర్తి, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన మొహ్మద్ ఇమ్రాన్ బాబా ను ఏఎంసీ డైరెక్టర్ నరేష్ నాయక్ మరియు కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందికంటి రాజేందర్, ఎన్ఎంఆర్ యువసేన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాఖీ, ఉపేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త.. అందుబాటులోకి పికప్ వ్యాన్‌లు




**హైదరాబాద్, డిసెంబర్ 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త.. శుక్రవారం నుంచి అందుబాటులోకి పికప్ వ్యాన్‌లు దూరప్రాంత ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ పికప్ వ్యాన్‌లను తీసుకొచ్చింది. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ఆర్టీసీ పికప్ వ్యాన్‌ల సేవలు అమల్లోకి వచ్చాయి. తొలి విడతలో ఈసీఐఎల్-ఎల్బీనగర్ మధ్య ఉన్న ప్రాంతాల నుంచి ఈ పికప్ వ్యాన్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, కందుకూరు వెళ్లేవారి కోసం ఈ పికప్ వ్యాన్‌లు ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు 040-69440000, 040-23450033 నంబర్లను సంప్రదించాలని ఆర్టీసీ తెలిపింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కసిరెడ్డి నారాయణ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనకు యేడాది పూర్తయిన సందర్భంగా, మరియు శాసనసభ్యులుగా విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న గౌరవ శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, శనివారం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సోదరుడు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

**– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





**వనపర్తి,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

శనివారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల ఆరోగ్యం బాగోలేక మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారికి పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని తెలిపారు వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు వనం రాములు మునిసిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి రఘుపతి రెడ్డి బి ఆర్ ఎస్ ముఖ్యనాయకులు పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ సాయినాథ్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ మధు మొగులయ్య గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు బీచుపల్లి మద్దిలేటి అంజి రవి గుణసాగర్ భాస్కర్ అంజి శ్రీనివాసులు మన్యం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొత్తూరు మండలంతో పాటు మున్సిపాలిటీలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**–ఎలక్ట్రిసిటీ ఏఈ రమేష్ గౌడ్**



**కొత్తూరు,డిసెంబర్ 07 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కొత్తూరు మండలం తో పాటు మున్సిపాలిటీ,పెంజర్ల,నాట్కోలో రేపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11 కేవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు కారణంగా, అలాగే ట్రీ కటింగ్ వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.దయచేసి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



**(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

షాద్ నగర్ పట్టణంలో బుగ్గారెడ్డి గార్డెన్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..


## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) : న్యూస్ చెన్నారావుపేట**



శనివారం రోజున చెన్నారావుపేట మండలంలోని,లింగాపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యదికారి డి ఆర్ జె మంజిలాల్ పి వి సి చేన్నరావుపేట, గార్లు హాజరై ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్య శాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ శిబిరంనకు శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 124 పశువులు రాగా 51ఎదుకు రాని, 44 దూడలకు నట్టల నివారణ మందులు 4 కృత్రిమ గర్భధారణ 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసారు,ఈశిబిరంనకుగోపాలమిత్ర సూపర్వైజర్ఎండి.జహంగీర్ వి . ఏ.రాజుగోపాలమిత్రులు బి.మధుకర్ ఏ.రమేష్ బి.లక్ష్మీనారాయణ, కె.ప్రసాద్, సిహెచ్ ప్రసాద్ . కె రాజకుమార్, పాడి రైతులు , తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ఆర్యవైశ్య ముద్దుబిడ్డ బచ్చు రాముకి డాక్టరేట్






**వనపర్తి,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

శనివారం తమిళనాడు ఊటీలో యూనిటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ వారు ఆర్యవైశ్య వనపర్తి ముద్దుబిడ్డ బచ్చు రామ్ కు డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. బచ్చు రాము ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ప్రజసమస్య లపై నిత్యం పోరాటం చేస్తూ, సామాజికవేత్తగా, పేరు తెచ్చుకుని మంచి గుర్తింపు ఉందని,ఈరోజు వనపర్తి బచ్చు రాము కి ఆల్ ఇండియా అసోసియేషన్ వారు డాక్టరేట అవార్డు 19 రాష్ట్రాల్లో కలిపి ఊటీలోఇవ్వడం వలన వనపర్తి పట్టణవాసులు మిత్రులు డాక్టరేట్ పట్టారావడంతో ఎంతో ఆనందం వ్యక్తంచేశారు. వనపర్తిని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని దాదాపు ప్రతి అమావాస్యకు నాలుగైదు సార్లు ప్రజలకు మరియు అన్నదాన కార్యక్రమాలు చేయడం,2004 లో బిజెపి పార్టీకి ఎంపీ జితేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వనందుకు బిజెపికెల్లి కచ్చితంగా ఇవ్వాలని ప్రాణ త్యాగం చేయడం జరిగింది 2016లో రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వనపర్తి మున్సిపల్ కార్మికులకు ఉచితంగా బట్టలు ఇవ్వడం దాదాపు 250 మందికి మున్సిపల్ కార్మికు లకుసిబ్బందికిదాదాపు 30 నుండి 50 మందికి హెూం గార్డ్స్ కు హెల్మెట్లు ఇవ్వడం,కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది,తొమ్మిది రోజులు కరోనా సమయంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి మరియు మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన పేద ప్రజలకు భోజనాలు కానీ టిఫిన్ కానీ పెట్టడం, ఒంటి కార్యక్రమాలను ఆయన నిర్వహించేవారు అని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి పార్టీలో ప్రచార కార్యదర్శి నుండి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా 2023 ఎన్నిక అయినా అప్పటినుంచి నిరంతరం ప్రజల కొరకు పోరాటం సాగిస్తున్నార్ని ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండులో మహిళలకుసులబ్ కాంప్లెక్స్ కట్టడానికి వనపర్తి డిఎం కి మహబూబ్‌నగర్ డిఎం కి హైదరాబాద్ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కి వనపర్తి సమస్యలపై నివేదికను అందించి ఆ సమస్యల పరిష్కార మార్గాలకు బచ్చురాం కారకుడని ఆయన మిత్ర బృందం తెలిపారు.

# జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం

**–ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి**




**వనపర్తి,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఒ.సి. సమావేశ మందిరంలో శాసన సభ్యులు తూడి మేగా రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి తో కలిసి లాంఛనంగా ప్రారంభిస్తూ జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని , ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలిపారు. ఆశా వర్కర్లు , ఏ.ఎన్.యం లు మనసు పెట్టీ పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు. శనివారం నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని తెలియజేశారు. శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్పూర్తి తో మనుసు పెట్టీ జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు. వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటాననీ జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యతను వైద్య సిబ్బంది తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు, ఏ . ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

**-ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం?**

**-సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి**

**- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**



**హైదరాబాద్,7 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,ఎర్రబెల్లి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

## అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం



**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చుని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చుని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.


# జైలుకు వెళ్లే తొందరలో కెటిఆర్

## -బాంబులు అనగానే భయంతో వణుకు
## -మంత్రి పొంగులేటి విమర్శలు



**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నేను బాంబులు అనగానే కేటీఆర్ ఉలిక్కిపడ్డారు.. బాంబులు పేలతాయి అనగానే ఢిల్లీకి ఎందుకు వెళ్లారు... కేంద్ర పెద్దలతో ఏం ఒప్పందం చేసుకున్నారని ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కేటీఆర్‌కు ఆత్రుత ఎందుకు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. తప్పు రుజువైనప్పుడు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. నేను అమిత్ షా కాళ్లు మొక్కిన అనడానికి సిగ్గుండాలి.. నా తల్లిదండ్రుల తర్వాత నేను కేసీఆర్ కాళ్లు మాత్రమే మొక్కిన. మెడలో పార్టీ కండువా వేసి ఆ కండువాతో నా గొంతు కోశారు. ఐదేళ్లు నా రాజకీయ జీవితం నాశనం చేశారు‘ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు మానుకోవాలని హితవుపలికారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చేది లేదన్నారు. విగ్రహాలు ఉండాల్సిన చోటనే ఉన్నాయన్నారు. రైతులను యువకులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేశామని, యువకులకు 57 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఏడాది పాలనలో తాము చెప్పని హామీలు కూడా నెరవేర్చామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశార్ణు.

# హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ




**హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం కోసం ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు





**జడ్చర్ల, డిసెంబర్ 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం గంగాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం

ఈ బోర్డులో ఎం.జానార్ధన రెడ్డి, ఎం.కేశవ రెడ్డి, కే.మల్లికార్జున యాదవ్, జి.రామచంద్రయ్య యాదవ్, ఎం.శ్రీనివాస రెడ్డి, జి.విశ్వప్రసాద్, బి.మహేష్ కుమార్ తదితరులను సభ్యులుగా నియమించారు. అర్చకుడు వి.కేశవ చారి ఎక్స్-ఆఫిషియో సభ్యుడిగా ఉంటారు. ట్రస్టీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఒక సంవత్సర కాలపరిమితి వరకు అధికారంలో ఉంటారు. ఈ కార్యక్రమంలో వంశపర్యంపర ధర్మకర్త వల్లభ గోకుల్ ముఖ్యపాత్ర



పోషించారు. ట్రస్ట్ బోర్డు ఏర్పాటును స్వాగతించిన ఆయన, “ఆలయం అభివృద్ధి కోసం ట్రస్ట్ బోర్డు ద్వారా మరిన్ని ప్రణాళికలు అమలు చేస్తాం. భక్తులకు మరింత సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తాం” అని అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, “లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు. కొత్త ట్రస్ట్ బోర్డు ఏర్పాటుతో ఆలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది. దేవస్థానం వద్ద చేపట్టాల్సిన పనులు, భక్తులకు అవసరమైన సదుపాయాలపై ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ దీప్తి రెడ్డి, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వీణ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ ఎండోమెంట్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ట్రస్టీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.

# టీఎస్ యూటీఎఫ్ అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక....

**హైదరాబాద్, డిసెంబర్ 7)నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు కార్యదర్శులుగా మహిపాల్ కరంటోత్, సురేష్ లను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదినె వెంకటప్ప మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ డీఏ లు విడుదల చేయాలి, పీఆర్సీ ని అమలు చేయాలి. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఈ నెలతో సంవత్సరం పూర్తయింది. తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలు మాత్రం అరకొరగానే నడుస్తున్నాయి. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంబడే పెండింగ్‌లో ఉన్న 3 డీఏ లను ఇస్తాం అలాగే 2023 జులై నుండి అమలు చేయాల్సిన పిఆర్సీ ని కూడా వెంటనే అమలు చేయడం జరిగింది అని చెప్పారు కానీ ఇచ్చిన మాటకు తగ్గకుండా మిగిలిపోయింది. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతి 6 నెలలకు ఒక డీఏను ప్రభుత్వం బాధ్యతగా ఇవ్వాలి ఇప్పటికి 4 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి 5 సంవత్సరాలకు ఒక సారి పిఆర్సీ ని అమలు చేయాలి జులై 2023 నుండి పెండింగ్‌లో ఉంది.అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అవి పొందడం ఉద్యోగుల హక్కు. ఇచ్చే ఈ ఆర్థిక కార్యక్రమం కూడా పండుగల కానుకలు చెప్పడం,







ఆర్థిక భారంగా చెప్పడం విడ్డురమని వెంకటప్ప అన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల సానుకుల ధోరణితో ఉండాలని కోరుతున్నాము. అలాగే రిటైర్డ్ అయ్యే ఉపాధ్యాయులకు రావలిసిన ఆర్థిక బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్, మెడికల్ బిల్స్ మొదలగునవి ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని కోరుతున్నాము. జడ్పీహెచ్ఎస్ ఇంజాపూర్ పాఠశాలలో జరిగిన టీఎస్యుటీఎఫ్ అబ్దుల్లాపూర్ మెట్ మరియు హయత్ నగర్ మండల మహాసభలకు చంద్రయ్య అధ్యక్షత వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా ఉపాధ్యక్షులు బింగిరాములయ్య, ఎన్.కల్పన, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.సుగంధ, జిల్లాదర్శకులు, జగన్నాథ్ శర్మ, ఎ.నాగేంద్రం, కార్యవర్గ సభ్యులు బి.ఎల్.భువనేశ్వరి, వెంకటేష్, హాజరైన ఈ సభలో మండల ప్రధాన కార్యదర్శి కరంటోత్ మహిపాల్ నివేదికను సమర్పించారు.

# టిఆర్ఎస్ఎంఏ మరియు నిసా కుటుంబ సభ్యులకు గోపాల్ రెడ్డి సూచన

**హైదరాబాద్, డిసెంబర్ 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మన సమాజం ఎదుర్కొంటున్న నైతిక మరియు సామాజిక క్షీణతను సూచించే రెండు ఘోరమైన సంఘటనలు నిన్న మన దేశాన్ని కుదిపేశాయని అన్నారు . ఆంధ్రప్రదేశ్‌లో, 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు తమ అధ్యాపకుడిని పాశవికంగా హింసించి, ఆయన ప్రాణాలను తీసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన యువ విద్యార్థుల్లో పెరుగుతున్న హింస, నిరంకుశత, మరియు శిస్సు లోపాన్ని హైలైట్ చేస్తుంది. హైదరాబాద్, తెలంగాణలో, ఓ తల్లి అర్ధరాత్రి సినిమా ప్రీమియర్‌కు తన ఇద్దరు చిన్నారులతో వెళ్లి, అక్కడ జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన భౌతిక వినోదాన్ని కుటుంబ సురక్షిత ప్రయోజనాల కంటే ప్రాముఖ్యం ఇవ్వడం వలన ఏం జరుగుతుందో ఆలోచించడానికి మనల్ని ప్రభావితం చేస్తుంది.

ఈ సంఘటనలు చిన్నతనంలోనే హింసాత్మక పట్ల నిర్లక్ష్యం మరియు అనుచిత కంటెంట్‌కు మించిన ప్రేరణ ఎలా ఉంటుందో వెల్లడిస్తున్నాయి. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, మరియు వినోదా మాధ్యమాల మీద అనియంత్రితంగా దృష్టిపెట్టడం ద్వారా విద్యార్థులు సంభావనాశీలత కోల్పోతున్నారు. ఇది దయ గుణాన్ని తగ్గించి, ఆవేశపూరిత ప్రవర్తనకు దారితీస్తోంది.

విద్యారంగం, తల్లిదండ్రులు, మరియు రాజకీయ నాయకుల సమాజం పట్ల సమిష్టి బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సమస్యలకు ప్రతిస్పందించేందుకు క్రింది చర్యలు **అవసరం:** గురువుల సంఘాలు మరియు అసోసియేషన్లు. పాఠశాలలలో శ్రద్ధ, గౌరవం, మరియు క్రమశిక్షణ గుణాలను పెంపొందించాలి. విద్యార్థుల్లో పెరుగుతున్న హింసను అరికట్టడానికి అనువైన విధానాలు మరియు ప్రణాళికలపై దృష్టి సారించాలి. గురువుల ఎమ్మెల్సీలు మీడియా హింసా గౌరవాన్ని నిరసించేందుకు కఠిన నిర్ణయాతీసుకోవలని, సమాజంలో బాధ్యతాయుత సృష్టిని ప్రోత్సహించడానికి సంబంధిత వర్గాలతో కలిసి పనిచేయాలి. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు తమ పిల్లల భద్రత, విద్య మరియు శ్రేయస్సును వినోదం లేదా వాహ్య సౌకర్యాల కన్నా ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లల మాధ్యమాలలో కలుషితమైన కంటెంట్‌కు అనుమతించకుండా,%ు% వారిలో కరుణ, బాధ్యత మరియు అవగాహన విలువలను బోధించాలి. మనం విద్యారంగానికి చెందినవారిగా, విద్యను మాత్రమే కాకుండా విద్యార్థుల నైతిక, భావోద్వేగ, మరియు మేధో వికాసానికి కాపాడే బాధ్యత కూడా వహించాలి. దయ, బాధ్యత మరియు గౌరవంపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించడానికి మనం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. సురక్షితమైన, కరుణతో నిండిన సమాజాన్ని మా పిల్లల కోసం మరియు మా సమాజం కోసం నిర్మిద్దాం. ఆదరణతో, మనం మార్పును తీసుకురాగలుగుతాం.